ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 20-7-2025 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. రేపటి నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో జరుగుతోంది.
2. భారత్ తన వ్యవహారాలను ఎలా నిర్వహించుకోవాలో నిర్దేశించే శక్తి ఈ గ్రహం మీద ఎవరికి లేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు.
3. మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించడంలో - యువ ఆధ్యాత్మిక సదస్సు - కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.
4. ప్రపంచవ్యాప్తంగా ఈరోజు అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

------------------

## DAY MONSOON SESSION

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా న్యూఢిల్లీలోని పార్లమెంట్ హౌస్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిల పక్ష సమావేశం జరుగుతోంది. పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా జరిగేలా ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతుంది. వివిధ రాజకీయ పార్టీల నాయుకులు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. కేంద్ర మంత్రి, రాజ్యసభలో సభా నాయకుడు జగత్ ప్రకాశ్ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, డాక్టర్ ఎల్ మురుగన్ ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. అలాగే కాంగ్రెస్ నుండి గౌరవ్ గొగోయ్, ప్రమోద్ తివారీ, NCP-SCP నుండి సుప్రియా సులే, DMK నుండి తిరుచ్చి శివ, సమాజ్ వాదీ పార్టీ నుంచి రామ్ గోపాల్ యాదవ్, DMK నుండి TR బాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు రేపటి నుండి ప్రారంభమై ఆగస్టు 21 వరకు కొనసాగుతాయి. ఈ వర్షాకాల సమావేశాల్లో మొత్తం 21 సార్లు ఉభయ సభలు సమావేశాలు అవుతాయి. ఈ సమావేశాల్లో, జాన్ విశ్వాస్ నిబంధనల సవరణ బిల్లు 2025, జాతీయ క్రీడా పరిపాలన బిల్లు 2025, మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2024 వంటి ముఖ్యమైన బిల్లులపై చర్చించి ఆమోదింప చేసుకునే అవకాశం ఉంది.

**NSD**

------------------------

**OPPOSITION MEETING**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు ప్రతిపక్ష ఇండి కూటమి నాయకుల సమావేశం నిన్న వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జరిగింది, ఈ సమావేశంలో కాంగ్రెస్, టిఎంసి, సమాజ్‌వాదీ పార్టీ, శివసేన (యుబిటి), డిఎంకె, సీపీఐ (ఎం), NCP-SCP లు పాల్గొన్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఎస్పీ నాయకుడు రాంగోపాల్ యాదవ్, డిఎంకెకు చెందిన తిరుచ్చి శివ ఈ సమావేశంలో పాల్గొని అనుసరించవలసిన వ్యూహంపై చర్చించారు.

**NSD**

------------------------

**AAP – SANJAY SINGH**

ఆమ్ ఆద్మీ పార్టీ AAP - I.N.D.I. కూటమి నుండి అధికారికంగా వైదొలిగింది. 2024 సార్వత్రిక ఎన్నికల కోసమే I.N.D.I. అలయన్స్ ఏర్పడిందని, ఆ తర్వాత ఆమ్ ఆద్మీ పార్టీ హర్యానా, ఢిల్లీ శాసన సభ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిందని AAP సీనియర్ నాయకుడు సంజయ్ సింగ్ మీడియాతో చెప్పారు.

**BYTE SANJAY SINGH**

**NSD**

------------------------

**PM - DRUG FREE INDIA**

మాదకద్రవ్య రహిత భారత్ ను సాధించడానికి - యువ ఆధ్యాత్మిక సదస్సు - కీలక పాత్ర పోషిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి - మన్సుఖ్ మాండవీయ పెట్టిన పోస్ట్ కు స్పందిస్తూ మోదీ... మాదకద్రవ్య రహిత భారత్ ను నిర్మించడంలో - యువ ఆధ్యాత్మిక సదస్సు ఎలా ఉపయోగపడుతుందో మాండవీయ తెలిపిన దైనిపై మోదీ స్పందించారు. 'యువ ఆధ్యాత్మిక సదస్సు' పై భారత్ ఆధ్వర్యంలో  వికసిత్ భారత్ కింద మాదకద్రవ్య రహిత యువత అనే ఇతివృత్తంతో - ప్రారంభమైంది. మాదకద్రవ్య దుర్వినియోగాన్ని ఎదుర్కోవడమే లక్ష్యంగా - నశా ముక్త్ భారత్ అభియాన్ కింద మోడీ ప్రభుత్వం చేపట్టిన విస్తృత ప్రచారంలో భాగంగా ఈ సదస్సు జరిగుతోంది. రెండు రోజుల పాటు జరిగే సదస్సు నిన్న ప్రారంభమైంది.

**NSD**

------------------------

**ODISHA-SHAKTISREE**

ఒడిశా ప్రభుత్వం రాష్ట్రంలోని కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో బాలికలకు భద్రతను కల్పించడానికి 'శక్తిశ్రీ' అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి నిన్న భువనేశ్వర్‌లో ఈ విషయాన్ని ప్రకటించారు. రాష్ట్రంలోని ఉన్నత విద్యా శాఖ పరిధిలోకి వచ్చే 16 విశ్వవిద్యాలయాలు, 730 ప్రభుత్వ, ఎయిడెడ్ కళాశాలలలో ఈ కొత్త కార్యక్రమాన్ని  అమలు చేస్తారు. ఇటీవల బాలాసోర్‌లోని ఎఫ్ఎం కళాశాలకు చెందిన ఒక విద్యార్థిని పై అధ్యాపక బృందంలోని ఒకరు వేధింపులకు గురి చేయడంతో ఆ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రకటించారు.

**NSD**

------------------------

**VP-IDES**

భారత్ తన వ్యవహారాలను ఎలా నిర్వహించుకోవాలో నిర్దేశించే శక్తి ఈ గ్రహం మీద ఎవరికి లేదని ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ అన్నారు. వైస్ ప్రెసిడెంట్స్ ఎన్‌క్లేవ్‌లో ఇండియన్ డిఫెన్స్ ఎస్టేట్స్ సర్వీస్ (IDES) 2024 బ్యాచ్ ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ధన్‌ఖర్ మాట్లాడుతూ.. సార్వభౌమ దేశమైన ఈ దేశంలో అన్ని నిర్ణయాలను తనకు తానే తీసుకుంటుందని అన్నారు. ఈ క్రమంలో ఎన్నో సవాళ్లు ఎదురవడమే కాకుండా విభజన తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు కూడా జరుగుతాయని ధన్‌ఖర్ చెప్పారు. దేశ జనాభాలో 65 శాతం మంది 35 ఏళ్లలోపు వారు కాబట్టి, ఇది దేశానికి ప్రయోజనం కలిగిస్తుందని, ప్రపంచం కూడ అసూయ పడే అవకాశం ఉందని అన్నారు. దేశం వికసిత్ భారత్ దిశలో పయనిస్తున్నదని ఉప రాష్ట్రపతి అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పౌరులపై దాడి చేయకూడదని, ఉగ్రవాద మౌలిక సదుపాయాలను మాత్రమే లక్ష్యంగా చేసుకుందని భారత్ శాంతి, అహింస  విశ్వసిస్తుందని ధన్కర్ అన్నారు. ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యంలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు ఎవరూ ఊహించని విధంగా దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని, అందుకే భారత్ వృద్ధిని కొన్ని శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని ఉపరాష్ట్రపతి అన్నారు. దేశ లక్ష్యం కేవలం తన ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేయడమే కాకుండా, ప్రజలను కూడా అభివృద్ధి చేయడమేనని ఆయన అన్నారు.

**------------- ఉప రాష్ట్రపతి -----------**

**NSD**

------------------------

**BALOCHISTAN PROTEST**

పాకిస్తాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బలూచ్ యక్జెహ్తి కమిటీ BYC  దేశ రాజధాని ఇస్లామాబాద్‌లో చేపట్టిన నిరసన ఐదవ రోజుకు చేరుకుంది. బలూచిస్తాన్ లో అదృశ్యం నిర్బంధాలకు గురైన కుటుంబ సభ్యులు,  BYC నాయకుల నేతృత్వంలో ఈ నిరసన జరుగుతోంది. నిన్న జరిగిన నాల్గవ రోజు నిరసనలో ఇస్లామాబాద్ ప్రెస్ క్లబ్‌కు వెళ్లే రోడ్లను మూసివేసి నిరసన స్థలానికి చేరుకోకుండా పాకిస్తాన్ అధికారులు తమ కుటుంబాలను అడ్డుకున్నారని నిరసనకారులు ఆరోపించారు. నిరసనలో పాల్గొంటున్న బలూచిస్తాన్‌కు

కుటుంబాలను బలవంతంగా వెనక్కి పంపడానికి ఒక బస్సును కూడా తీసుకువచ్చారని నిరసనకారులు ఆరోపించారు. నిరసనకారులలో మహిళలు, వృద్ధ మహిళలు, పిల్లలు ఉన్నారు.

**NSD**

------------------------

**INTERNATIONAL CHESS DAY**

ప్రపంచవ్యాప్తంగా ఈరోజు అంతర్జాతీయ చెస్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

ఈ సంవత్సరం.. సమ్మిళిత విద్య, సాధికారత, మానసిక శ్రేయస్సును సూచించేలా FIDE " Year of Social Chess"ను ప్రారంభించింది. 1924లో జూలై 20న FIDE ఏర్పాటైంది. అంతర్జాతీయ చెస్ దినోత్సవం 2025 ఇతివృత్తం "ప్రతి కదలిక లెక్కించబడుతుంది". విశ్వనాథన్ ఆనంద్ మొదలుకొని నేటి తరం వరకు చెస్ లో తమ ప్రతిభను చాటుతున్నారు.

**NSD**

------------------------

**WCL Champions**

వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ డబ్ల్యూసీఎల్ లో భారత్-పాకిస్థాన్ ల మధ్య మ్యాచ్ రద్దయింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.... భారత్‌ను తీవ్రంగా విమర్శించిన... షాహిద్ అఫ్రిది నేతృత్వంలోని జట్టుతో ఆడబోమని... ఓపెనర్ శిఖర్ ధవన్, సురేశ్ రైనా వంటివారు నిర్ణయం తీసుకోవడంతో... నిర్వాహకులు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజల మనోభావాలను గాయపరిచినందుకు క్షమాపణలు కోరారు. కాగా ఈ మ్యాచ్ ఈ ఉధయం బర్మంగ్ హామ్ లోని ఎడ్జ్ బాస్టన్ లో ప్రారంభం కావాల్సి ఉంది.

**NSD**

------------------------

**PM - MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 27న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం

అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 124వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం  నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెల్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------

**GANESH CHATURTHI-TRAINS**

రాబోయే గణేష్ చతుర్థి పండుగ సందర్భంగా ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ కొంకణ్‌కు వెళ్లే మార్గాల్లో 262 ప్రత్యేక రైళ్లను నడపనుంది. సెంట్రల్ రైల్వే సావంత్‌వాడి రోడ్, కుడల్, రత్నగిరి, పెర్నెమ్ వంటి గమ్యస్థానాలను కలుపుతూ 192 ప్రత్యేక రైళ్లను నడుపుతుంది. లోకమాన్య తిలక్ టెర్మినస్, దాదర్, పన్వేల్, థానే, పూణే వంటి కీలక టెర్మినల్స్ నుండి రైళ్లు నడుస్తాయి. లోకమాన్య తిలక్ టెర్మినస్, సావంత్‌వాడి రోడ్ మధ్య 40 రైళ్లు, కుడల్‌కు 36, వివిధ స్టేషన్ల నుండి రత్నగిరి, కుడల్‌కు 24 రైళ్లు, ప్రధాన కేంద్రాలను, కొంకణ్ పట్టణాలను అనుసంధానించే అనేక ఇతర రైళ్లు ఇందులో ఉన్నాయి.

**NSD**

------------------------

Prime Minister Narendra Modi has shared an article highlighting the significance of the Yuva Spiritual Summit, callingit a major step toward achieving a drug-free India. In reply to a post by UnionMinister for Youth Affairs and Sports, Mansukh Mandaviya, Mr Modi said, Dr.Mandviya elaborates on how the Yuva Spiritual Summit marks a major step inbuilding a drug-free India.  Organised by the MY Bharat initiative, the 'Youth Spiritual Summit' isbeing held on the sacred ghats of Kashi with the theme "Drug-FreeYouth for a Viksit Bharat". The 2-day summit, which began yesterday, is part of the Modi government's broader campaign under the Nasha Mukt Bharat Abhiyan (Drug-Free India Movement), aimed at tackling substance abuse through youth-led initiatives.

**<><><>**

AamAadmi Party (AAP) has formally quit the Indian National Developmental Inclusive(INDI) Alliance. Senior AAP leader Sanjay Singh told media that the I.N.D.I.Alliance was formed just for the 2024 general elections and after that AAP contested the Haryana and Delhi assembly elections alone.

**BYTE- SANJAY SINGH**

**<><><>**

In Pakistan, the sit-in protest by Baloch Yakjehti Committee (BYC) against thegovernment has entered its fifth day at the capital city of Islamabad. Theprotest is led by families of forcibly disappeared persons and detained leaders of BYC from Balochistan. On the fourth day of the protest yesterday, theprotesters alleged that the families were barred from reaching the protest siteby Pakistani authorities as they sealed off the roads leading to the Islamabad Press Club. The protesters further alleged that a bus was also brought to the protest site to forcibly deport the families back to Balochistan. Theprotesters include women, elderly women and children. In a social media post, the Baloch Yakjehti Committee said that the ongoing restriction on the protest and illegal detentions of its leaders, reflects adeliberate and systematic attempt to silence Baloch voices.

**<><><>**

The Cricket match between India Champions and Pakistan Champions has been called off at the World Championship of Legends (WCL) 2025. The match was canceled after organisers faced major blacklash amid India's ongoing tensions with Pakistan due to cross-border terrorism. In a public statement, the WCL league apologised to the fans for hurting their sentiments and the discomfort caused to Indian Cricket Legends. Indian veterans including Suresh Raina, Shikhar Dhawan and others have also refused toplay against Pakistan. The match between India and Pakistan was earlier scheduled for today at Edgbaston in Birmingham.

**<><><>**

International Chess Day is being observed today globally. Each year on 20th of July, theglobal chess community unites to celebrate this day, commemorating the foundingof FIDE in 1924. This year, FIDE launched the "Year of Social Chess",an initiative dedicated to using the game as a tool for inclusion, education,empowerment, and mental well-being. The theme

for International Chess Day 2025is “Every Move Counts”, which reminds us that, on the board and in life, everydecision shapes our journey. From ViswanathanAnand to the new-generation prodigies, Indian chess wizards are turning the chessboard into a stage for global glory.

**<><><>**

**SHUKLA MP-I 20-07-2025**

**VP-IDES**

Vice President Jagdeep Dhankhar has said that there is no power on the planet to dictate India how to handle its affairs. Addressing the officer trainees of Indian Defence Estates Service (IDES) 2024 batch at the Vice-President’s Enclave, Mr. Dhankhar stated that all decisions in this country, a sovereign nation, are taken by its leadership. Mr. Dhankhar underlined that there will be challenges and including the attempt to create divisiveness. He said that country's demographic dividend is a global envy as 65 percent of its population is below 35 years of age. The Vice President added that the country is marching in the direction of Viksit Bharat.

Praising India for its calibrated decision to not attack civilians and only target terror infrastructre during Operation Sindoor, the Vice President said that India believes in peace and non-violence. Mr Dhankhar said that India taught a lesson to terror perpetrators by targeting Bahawalpur and Muridke in Pakistan.

The Vice President added that there are forces that cannot digest India's rise because no one expected when the entire world was reeling under economic depression, India's economy was robustly stout. He said that India's objective is not to just simply grow its economy but to also develop the people. Mr Dhankhar added that India has become globally the most aspirational nation in the world.

**CB/AKSHIT/PIB/0340**

**SHUKLA MP-I 20/07/2025**

**ODISHA-SHAKTISREE**

Odisha government has decided to launch a special programme 'Shaktisree' to ensure safety of girl students in colleges and universities in the state. Chief Minister Mohan Charan Majhi announced this in

Bhubaneswar yesterday. The new programme will be implemented in all 16 universities and 730 government and aided colleges coming under the Higher Education Department of the state. The announcement came in the wake of self-immolation of a girl student of FM College in Balasore over alleged harassment by a faculty member recently.

**CB/PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0345**

**SINGHAL DP-I 20/07/2025**

**DAY MONSOON SESSION**

The all-party meeting convended by the government ahead of the Monsoon Session of Parliament is underway at Parliament House Annexe in New Delhi. During the meeting, government will seek cooperation from all political parties to ensure smooth functioning of both Houses of Parliament. Floor leaders of different political parties are attending the meeting. Union Minister and Leader of the House in the Rajya Sabha Jagat Praksah Nadda, Parliamentary Affairs Minister Kiren Rijiju, Ministers of State for Parliamentary Affairs Arjun Ram Meghwal and Dr L Murugan are present in the Meeting. Besides, Gaurav Gogoi and Pramod Tiwari from Congress, Supriya Sule from NCP-SCP, Tiruchi Siva of DMK, Ram Gopal Yadav of Samajwadi Party and T R Baalu from DMK are present in the meeting.

The Monsoon Session begins from tomorrow and will continue till 21st of August. During the session, there will be a total of 21 sittings of both Houses. During the session, important legislations including Jan Vishwas (Amendment of Provisions) Bill 2025, the National Sports Governance Bill 2025 and the Merchant Shipping Bill, 2024 are expected to be taken up for discussion and passage.

**<><> Anuapam/ Anand 1141**